"ఈయనే నా భర్త" పరిచయం చేసిందిముక్తామణి తన ప్రక్క నున్న యువకుణ్ణి.

ఈసారి తెల్లబోవటం మిసెస్ ఉత్పల్‌దత్ వంతయింది.

"మరి ఆయన....!" అడిగింది.

"ఎవరు!"

"మీతో పాటు వుడ్ వర్క్సుకి అటెండయిన ముసలాయన!"

ముక్తామణి చిన్నగా నవ్వి అడిగింది.

"కొంపతీసి ఆయన నా భర్తనుకున్నారా! మా వుడ్ వర్క్స్ కాంట్రాక్టర్. మా ఆయన ఆఫీస్‌టూర్లో వుండగా నేనే ఇక్కడి పనులు చూసుకునే దాన్ని"

"ఓ సారీ"

ముక్తామణి మళ్ళీ చిన్నగా నవ్వి చెప్పింది.

"మన ప్లాట్స్‌లో వుండే వాళ్ళం ఒకరితో వకరు మాట్లాడుకోక పోవటంవల్ల ఇలాంటి ఇబ్బందులు కూడా వుంటాయన్నమాట. ఇక నించి ఈ ఆచారం మానేయాలి."

## కళ్ళు

జ్ఞానమూర్తంటే వనజకి ఎనలేని ప్రాణం. వనజన్నా జ్ఞానమూర్తికి పంచప్రాణాలు. తన రెండుకళ్ళతో సమానం ఎందుకంటే, జ్ఞానమూర్తికి రెండుకళ్ళూ లేవు. గ్రుడ్డివాడు. ఇద్దరూ ప్రేమించి పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళయాక ప్రేమించుకున్నారు.

పెళ్ళయ్యాక, కాలం ఎదురు తిరగడం చేత గ్రుడ్డివాడయాడు జ్ఞానమూర్తి. కంట్లో స్పార్క్ పడి. నాలుగేళ్ళుగా అలాగే కాలం గడుపు

తున్నాడు. కొత్తగా ఆ వూరికి టోరంటోనుంచి ఓ కళ్ళ డాక్టర్ వచ్చాడు. అనేకమంది కళ్ళు ఆపరేషన్ చేసి దృష్టి తెప్పించాడు. క్లిష్టమయిన కేసుల్లోకూడా విజయం సాధించాడు ఆ డాక్టర్.

ఈ సంగతి తెలిసిన వనజ జ్ఞానమూర్తిని ఆ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళి పరీక్ష చేయించింది. డాక్టర్ ఆపరేషన్ చేసే కళ్ళు వచ్చే అవకాశం వుందని చెప్పాడు. పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేయడానికి అంగీకరించాడు. ప్రతిరోజు వనజ జ్ఞానమూర్తిని డాక్టర్ దగ్గరకి తీసుకెళ్తుంది. ఇంజెక్షన్స్ ఇస్తున్నాడు డాక్టర్.

పదిరోజుల తర్వాత ఆపరేషన్ చేసాడు డాక్టర్. మరో ఇరవై రోజులదాక తన ఆస్పత్రిలోనే వుండాలనీ, తర్వాత కట్లు విప్పుతాననీ చెప్పాడు డాక్టర్. జ్ఞానమూర్తి ఆ ఇరవై రోజులూ భవిష్యత్తు గురించి కొత్తకొత్త కలలుకంటూ గడిపాడు. ఎక్కడలేని వుత్సాహం వస్తుంది రోజులు దగ్గరపడుతున్న కొద్దీ.

మర్నాడే కట్లువిప్పేది. కళ్ళు రాగానే మొదట ఆ డాక్టర్‌ని. అటు తర్వాత వనజనీ చూడాలని తన కోరిక వ్యక్తంచేశాడు జ్ఞానమూర్తి. చిరునవ్వుతో అంగీకరించాడు డాక్టర్.

ఆ రాత్రి జ్ఞానమూర్తికి మెలకువ వచ్చింది అర్ధరాత్రి దాటాక.

"హుష్. ఆయనకి మెలకువవస్తే కష్టం. ఇక్కడ కాదు" వినపడింది వనజ కంఠం చిరుకోపంగా.

"నా కన్సల్టింగ్ రూంకి పోదాం పద" వినబడింది డాక్టర్ కంఠం మత్తుగా.

మర్నాడు వుదయం కట్లు విప్పడానికి జ్ఞానమూర్తి గదిలోకి వెళ్ళాడు, డాక్టర్ నర్స్, వనజలతో.

జానమ్మూర్తి కళ్ళకుండాల్సిన బాండేజ్ నేలమీద పడివుంది. ఆమ్లేట్ తినే ఫోర్క్‌తో తన రెండు కళ్ళనీ పొడుచుకున్న జ్ఞానమూర్తి బాధగా దొర్లుతున్నాడు మంచంమీద. తడిసి గడ్డకట్టిన రక్తం పరుపుమీద నల్లగా అసహ్యంగావుంది—అశ్లీలవంతురాలిలా.

## పోటీ

ఆఫీసునుంచి ఇంటికి వచ్చేసరికి.

చిన్నవదిన ముందు గదిలో ప్రత్యక్షమైంది. అక్కయ్యతో దేన్ని గురించో మాట్లాడుతోంది.

"టేబిల్ ఫేన్‌కొని మంచిపని చేసావ్. మీ అన్నయ్య బోనస్ డబ్బుతో సీలింగు ఫేన్ కొనిపడేసారు. మధ్యగదికి మాత్రమే గాలి వస్తుంది. వంటగదిలో పక్క ఎంపక్క మీ టేబిల్‌ఫేన్ అయితే, ఏ గదికి కావాలంటే ఆ గదికి తిప్పుకోవచ్చు ఉపయోగం ఎక్కువ."

వెళ్ళబోయేముందు "వచ్చే ఆదివారం నువ్వు, అక్కయ్య, బావ మా ఇంటికి భోజనానికి రావాలి" అని ఆహ్వానించి, వస్తామనిపించుకుని వెళ్ళింది చిన్న వదిన.

అక్కయ్య రాత్రి అన్నాలముందు ఆలోచనగా అన్నది నాతో. "చిన్న వదిన మొహమాటానికి నాముందు నిన్ను మెచ్చుకుంది. కాని, సీలింగ్ ఫేన్ అయితేనే మంచిదట చెప్పింది నువ్వు రాబోయే ముందే సీలింగుకి బిగించబడి వుంటుంది కాబట్టి గదిలో అందరికి గాలి తగులుతుందట. టేబిల్ ఫేన్‌లాగా అది త్వరగా పాడవదట. తిరిగేప్పుడు దీని కొచ్చినంత చప్పుడుండదట సీలింగు ఫేన్. అయితే ఇది మార్చి సీలింగు ఫేన్ తీసుకురారాదా? ఆ డీలర్ నీ స్నేహితుడేగా"

ఇంటిలోని పోరు, పంటిలోని నొప్పి భరించటం కష్టం కాబట్టి నాకు తెలిసిన ఆఫీసర్‌ని బతిమాలి టేబిల్ ఫేన్ ఇచ్చి పైన పావలా ఇస్తే